ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 08 డిసెంబరు, 2025 | పేజీలు : 06

## కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి



మెయిన్‌లో

### తెలంగాణ రైతు చెమటతో

# పచ్చగా మారిన పురోగతి

సామాజిక వేత్త ఇవి శ్రీనివాసరావు, హనుమకొండ

**ప్రజాపక్షం/ హనుమకొండ:**తెలంగాణ వ్యవసాయ రంగం గత కొన్ని దశాబ్దాల్లో అనూహ్యామైన మార్పులను చూశింది.ఒకప్పుడు తెల్లవారకముందే ఎద్దులను పట్టుకొని పొలాలకు బయలుదేరిన రైతు నేడు అదే రైతు ఆధునిక యంత్రాల నడుమ డిజిటల్ సూచనలతో సాగుకు ఉపక్రమిస్తున్నాడు.వ్యవసాయ రంగంలో "నాగలి నుంచి హార్వెస్టర్ వరకూ" సాగిన ఈ పరివర్తన యాత్ర..తెలంగాణ రైతు పట్టుదల, చెమట, శ్రమ, ధైర్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నది. పూర్వపు వ్యవసాయం అంతా చెమటతో సాగిన సంప్రదాయ జీవితమే. మట్టినే పుణ్యంగా భావించి పని చేసిన పల్లె రైతు జీవితం ఎన్నో కష్టాలతో నిండేది. వర్షాలపై ఆధారపడిన సాగుచేతిపనితో సాగిన పంట పనులు దిగుబడి తక్కువ, అనిశ్చితి ఎక్కువఅన్నట్లుగా ఉండేది. పాత వ్యవసాయ పద్ధతుల ముఖ్య లక్షణాలలో మానవ శ్రమ, ఎద్దుల శ్రమపైనే పూర్తిగా ఆధారపడటం జరిగింది. కుటుంబమంతా పొలం పనిలో పాల్గొనడం,కోత చేతి పనితనం వల్ల ఎక్కువ సమయం పట్టడం, కార్మికుల కొరత వల్ల పంటకు నష్టం కలిగడం జరిగేది. రైతుల శ్రమ మాత్రం ఎక్కువైనా పొలంపై గడ్డపై పుట్టిన ప్రేమ రైతు హృదయంలో ఎప్పుడూ ఉట్టిపడేది.



**మధ్యంతర యాంత్రీకరణ : రైతుకు ఊరట ఇచ్చిన ప్రథమ మార్పు**

ఇనుప పరికరాలు, గాటు, చేతికోత పరికరాలు ప్రవేశంతో వ్యవసాయం కొంత సులభతరమైంది.పనులు వేగవంతమైనా దిగుబడులు పెద్దగా పెరగలేదు.అయితే ఇదే దశ ఆధునిక వ్యవసాయానికి బాటలు వేసింది.

**ట్రాక్టర్ యుగం : తెలంగాణ వ్యవసాయానికి విప్లవాత్మక మలుపు**

1980లలో ట్రాక్టర్ ప్రవేశం రైతు జీవితానికే కొత్త భాష్యాన్ని తెచ్చింది.వందల ఎకరాలు సైతం సులభంగా దున్నే అవకాశం,రోటావేటర్లు, టిల్లర్లతో నేల మెత్తబడటం రైతు సమయం, శ్రమ రెండూ గణనీయంగా తగ్గిపోవడం జరిగింది. గంటల్లోనే పలు రోజుల పనులు పూర్తవడం జరిగాయి. దీంతో ట్రాక్టర్ శబ్దం రైతు ఇంటికే ఒక కొత్త ఆశను తీసుకొచ్చింది.

**సీడ్ డ్రిల్ నుంచి డ్రోన్ వరకూ :ఆధునిక సాంకేతిక వ్యవసాయం**

టెక్నాలజీ ఎదుగుదలతో యాంత్రీకరణ గ్రామాలకు చేరువైంది.సీడ్ డ్రిల్లులతో విత్తనం సమానంగా నాటడం,పవర్ వీడర్లతో కలుపు నియంత్రణ సులువైంది.బూమ్ స్ప్రేయర్లతో సమగ్రమైన పిచికారి, డ్రోన్ టెక్నాలజీతో ఖచ్చితమైన పోషక/పురుగు మందుల వర్తన జరిగాయి. ఈ పరికరాల వల్ల రైతు ఉత్పాదకత, దిగుబడులు పెరిగి, సమయం ఆదా అయింది.

**హార్వెస్టర్ యుగం : వ్యవసాయానికి అత్యంత పెద్ద మలుపు**

కాంబైన్ హార్వెస్టర్ తెలంగాణ వ్యవసాయాన్ని పూర్తిగా మార్చేసింది.కోత + త్రేషింగ్ + విన్నోవింగ్— ఒకేసారి జరుగడం,పనిమనిషి లభ్యత కొరత ఉన్నా పంట నష్టాలు లేకపోవడం,గంటల్లో ఎకరాల కొద్దీ కోత ద్వారా ఖర్చు

తరువాయి 2లో

## ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది

### ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలి

**ప్రజాపక్షం / జనగామ :** ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పిలుపునిచ్చారు. మొదటి, రెండు, మూడో విడత జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌లో ఆయా మండలాల్లో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొనే సౌకర్యాన్ని కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు తాము ఓటరుగా నమోదైన సంబందిత మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో



తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని తెలిపారు. మొదటి విడతలో పోలింగ్ వారికి డిసెంబర్ 9న, రెండో విడత పోలింగ్‌లో పాల్గొనే వారికి డిసెంబర్ 12న మూడో విడత పోలింగ్‌లో పాల్గొనే వారిక డిసెంబర్ 15న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహిస్తారన్నారు. అన్ని మండలాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయబడనట్లు ఓటర్ల జాబతా, వార్డు మెంబర్ వవరాలు తెలియజేసేందుకు ప్రత్యేక సిబ్బందని నియమంచినట్లు తెలిపారు. మొదటి విడతలో జరిగే మండలాల్లో చిల్పూర్ వారి కోసం ఎంపిడిఓ ఆఫీఫ్, స్టేషన్‌ఘనపూర్ వారికి రైతు వేధిక, జఫర్‌గడ్ వారికి సోషల్ వేల్ఫేర్ స్కూల్, లింగాలగనపురం వారిక ఎంపిడిఓ కార్యాలయం, రఘునాథపల్లి వారికి తహాశీల్దార్ కార్యాలయంలో ఫెలిస్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10 గంటల నుండి సా: 4 గంటల

తరువాయి 2లో

### ఆత్మ బలిదానాలు వద్దు పోరాటాలతోనే

## బిసి రిజర్వేషన్ సాధిద్దాం

'ఇంటలెక్చువల్ ఫోరం' రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేశ్





**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఆత్మ బలిదానాలు వద్దు పోరాటాలతోనే బీసీల 42శాతం సాధిద్దామని రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేశ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ చందా మల్లయ్య ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వరాచారి ఆశయ సాధన సభ, ఆయన ఆత్మ శాంతికి

తరువాయి 2లో





## రాఘవపూర్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా

### స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** మండలంలోని రాఘవపూర్ గ్రామంలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గంగుల మహేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ. 29 కోట్లతో గండి రామారం రిజర్వాయర్ నుంచి కెనాల్ నిర్మాణం పూర్తి చేసి రాఘవాపూర్ బానాజీ చెరువు, ఊర చెరువు నింపి మత్తడి పోయించి పంట పొలాలకు సాగునీరు అందించినట్లు తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో రాఘవపూర్‌లో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలను ఏర్పాటుచేసి 170 ఇళ్లు ఇచ్చినట్లు తెలిపారు. రాఘవపూర్ గ్రామంలో అభివృద్ధి జరిగిందంటే కడియం శ్రీహరి ద్వారానే జరిగిందన్నారు. ఇంకా చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందని ఆ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గంగుల మహేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో ఎమ్మెల్యే ఉన్న వ్యక్తి పనులు అమ్ముకున్నారు. పదవులు అమ్ముకున్నారు. పథకాలు అమ్ముకున్నారు. కాని నేను నీతి నిజాయితీతో పని చేస్తానన్నారు. రాఘవపూర్‌లో ఎస్సీ కాలనీ మీదుగా మీదికొడ వరకు బీటీ రోడ్డు కావాలన్నా.. సర్వీస్ రోడ్డు కావాలన్నా కాంగ్రెస్ బలపర్చిన గంగుల మహేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి గంగుల మహేశ్వర్‌రెడ్డి, బొందయ్య, రాజు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

### ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎత్తుకుపై ఎత్తులు

### పొద్దంతా ప్రచారం రాత్రంతా జాగారం

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి.ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు. పోద్దెన్నే 6 గంటలకు ప్రచారం ప్రారంభించి రాత్రి అయిన తర్వాత ఓటర్లకు మద్యం సీసాలతో ముంచుతూ జాగారం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని 41 గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికలలో ప్రధాన పార్టీలు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు పోద్దున్నే ఊరంతా కలియ తిరుగుతూ ఓ అన్న ఓఅక్క ఓతాత అవ్వ అంటూ వరుసలు కలుపుతూ మీ ఓటు మాకే మనమంతా ఒకటే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మూములుగా అయితే ఇంటి దగ్గర కూడా రానీయని నాయకలు నేడు వాళ్ళ గుమ్మముల దగ్గరికి వెళ్లి వాళ్ళు బయటికి వచ్చేంతవరకు వెయిట్ చేసి వాళ్ళింట్లో ఛాయలు టీఫిన్లు తాగుతూ మీరు మావారే అంటూ



మంచిగా చేసుకునేందుకు చూస్తున్నారు.ముఖ్యంగా తమ పంచాయతీ తండాల నుండి బతుకు దెరువు కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్ళిన వారి కుటుంబ సభ్యుల వివరాలను బంధువుల ద్వారా తెలుసుకోని వారిని అశ్రయిస్తూ తమకు మద్దతు తెలపాలని ఎన్నికల రోజు ఓటు వేసేందుకు వస్తే అన్ని మంచి చెడ్డ చూసుకుంటామని హామీలు ఇస్తున్నారు.ముఖ్యంగా మెజార్టి ప్రజలు పట్టణల్లో ఉంటుండగా వారి మీదనే దృష్టి పెడితే ఓట్లు ఎక్కువ పోందచ్చని దానిపైనే ఫోకస్ పెట్టారు.ఒకప్పుడు ఎన్నికలకు ఖర్చు చేయాలంటే పైసలు తరలించాలి. అయితే నేడు కాలం



మారింది.ప్రచారశైలి మారింది దానికి అనుగుణంగానే అభ్యర్థులంతా అప్డేట్ అయ్యారు. తమకు మద్దతు తెలిపే వారికి కోరికల చిట్టాలపై సైన్ చేస్తూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. అయితే ఎన్నికల నిబంధన ప్రకారం తాము ఖర్చు చేసే ప్రతి రూపాయికి గెలిచిన తర్వాత లెక్కలు చూపించాల్సి ఉంటుంది.దీంతో ఎన్నికల ఖర్చు చేసే డబ్బు వేరే మార్గాల ద్వారా మళ్ళిస్తున్నారు ఓటర్లకు ప్రధానంగా తమ అనుచరులు బంధువులు పార్టీ నేతలు కార్యకర్తలు ద్వారా డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు ఏది ఏమైనా పల్లెల్లో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకోంది.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక



**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ కుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు బేడ బడుగ జంగం సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాగి సంగీత జగదీశ్వరాచారి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బేడ బుడగ జంగం సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని అమర్‌సింగ్ తండా కాంగ్రెస్ పార్టీ ఎనిమిదవ వార్డు అభ్యర్థిని ధరావత్ మౌనిక ఉపేందర్ బీఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అమర్‌సింగ్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు అభ్యర్థిని ధరావత్ మౌనిక ఉపేందర్‌లు బీఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంల బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్‌కుమార్, అమర్‌సింగ్ తండా గ్రామ ఇన్‌చార్జ్ ధరావత్ బాలునాయక్, బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య శిరీష శోభన్, సీనియర్ నాయకులు బాలాజీ, రాములు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేటలో ప్రచారంలో దుసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోవిందరావుపేటలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పోరిక కిరణ్ కుమార్ ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని అడుగుఅడుగునా జనాలు స్వాగతం పలుకుతున్నారు ఈ రోజు ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు పూర్తిగా మద్దతు తెలిపారు ఈ ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాలనీ లో వున్న ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ బిజెపి ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే ప్రగతి సాధ్యం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడే పల్లెల్లో ప్రగతి సాధ్యమవుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఈదులకుంట తండా, భోజ్య తండా, హచ్చుతండా, పెద్ద మంగ్యా తండా, సోమారపు కుంట తండా గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. 420హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ అమలు చేయకుండా మోసగించిందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలన్నీ బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరా మహిళా శక్తి చీరెల పేరుతో మహిళల ఐకేపీ ఖాతాల నుండి డబ్బులు తీసుకొని చీరెలు పంచుతూ ప్రజలను మోసగిస్తుందన్నారు. యాసంగి నుండి ఇప్పటి వరకు రైతులకు బోనస్ ఇవ్వలేదని, రైతులు రెండు పంటలకు బోనస్ లేకుండానే నార్లు వేసుకోవాల్సిన పరిస్థితి



వచ్చిందన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మాలోతు రవినాయక్, మౌనిక సంతోశ్, జాటోతు రమేశ్‌నాయక్, గుగులోతు బిచ్చయ, బానోతు రాజ్‌కుమార్, నాయకులు కుమారస్వామి, కాలునాయక్, కోటిరామ్, యాకన్న, వీరన్న, సుధాకర్, నవీన్, మోహన్, శ్రీను, సోమ్లా, పవన్, బాలాజీ, రాజారాం, యాకేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్‌లో సత్తాచాటిన ఆదర్శ విద్యార్థులు

**ప్రజాపక్షం/కాటారం:**జిల్లా స్థాయి సైన్స్ ఫయిర్ లో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు వివిధ విభాగాల్లో సత్తా చాటి విజేతలుగా నిలిచారు. సైన్స్ సెమినార్ లో సృజన అనే విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. సీనియర్ కేటగిరీలో అస్వద్, అబ్దుల్ రెహన్ అనే విద్యార్థులు నీటి సంరక్షణ, నిర్వాహణపై వాటర్ వైస్ ఫ్యూచర్ బ్రైట్ అనే వినూత్న ఆలోచనతో రూపొందించిన ప్రాజెక్ట్ ద్వితీయ బహుమతి సాధించింది. జూనియర్ కేటగిరీలో గ్రీష్మవేద, జస్మిత ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగంలో రూపొందించిన ఆటో డ్రైన్ గేట్ ప్రాజెక్ట్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. సాంస్కృతిక విభాగంలో గ్రూప్ డ్యాన్స్ ప్రథమ బహుమతి, సోలో





సింగింగ్ నవ్య మొదటి బహుమతి సాధించారు. జిల్లా స్థాయి స్కిట్ లో పర్యావరణ పరిరక్షణపై ఇచ్చిన ప్రదర్శన సైతం మొదటి స్థానం సాధించి అందరిని ఆలోచింపజేసింది. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా స్థాయి సైన్స్ ఫయిర్ లో అన్ని విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను, గైడ్ టీచర్లను ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్‌లో సత్తాచాటిన పి. వైశాలి

**ప్రజాపక్షం/గణపురం:**జిల్లాస్థాయి సైన్స్ ఫయిర్ లో గణపురం మండలంలోని ఫ్రోబెల్ మోడల్ స్కూల్ విద్యార్థులు పి వైశాలి, పి దీక్ష సీనియర్ విభాగంలో మొదటి బహుమతిని, ఎల్ రితిక చౌహన్, ఈ శాన్విత తృతీయ బహుమతి గెలుచుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్ ఫయిర్ లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ బహుమతులు మరియు సర్టిఫికెట్లను అందజేసి విద్యార్థినీలను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ, సైన్స్ ఫయిర్ లో విద్యార్థినిలు పాల్గొనడం వల్ల విద్యార్థులలో శాస్త్రీయ దృష్టి కోణం పెరుగుతుందని ప్రయోగాలు చేయడం ద్వారా ప్రాక్టికల్స్ పరిజ్ఞానం పెరుగుతుందని కొత్త ఆలోచనలు అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి వేదికగా నిలుస్తుంది. పోటీ భావన ఆత్మవిశ్వాసం పెరుగుతాయి, శాస్త్రం పై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. గెలుపొందిన విద్యార్థినులను పాఠశాల కరస్పాండెంట్ పబ్బా శివ శంకర్ గౌడ్, డైరెక్టర్లు సుంకరి జగ్గారెడ్డి, ఎల్ యాదగిరి విద్యార్థినులను అభినందించారు.

## తెలంగాణ రైతు చెమటతో పచ్చగా మారిన పురోగతి

(మొదటి పేజీ తరువాయి)

తగ్గడం, సమయం ఆదా అవ్వడం జరిగాయి. ఇక వరి సీజన్ అంటే తెలంగాణ పొలాల్లో హార్వెస్టర్ గర్జనే వినిపిస్తుంది.

డిజిటల్ తెలంగాణ వ్యవసాయం :శాస్త్రీయ సూచనలతో సాగు నేడు రైతు చేతిలో మొబైల్ ఫోన్ ఒక వ్యవసాయ మార్గదర్శిని అయింది. డ్రోన్ సర్వేలు, శాటిలైట్ ఆధారిత పంట సూచనలు,వాతావరణ హెచ్చరికలు,మార్కెట్ ధరల సమాచారం, ఐఓటీ సెన్సర్లతో ఆటోమేటిక్ నీరుపారుదల అందుబాటులోకి వచ్చాయి. వ్యవసాయం ఇప్పుడు శాస్త్రీయ, డేటా ఆధారిత, ఆధునిక రంగంగా పరిణమించింది.కానీ యంత్రాలు మారాయి.. కాలం మారింది.. పంట విధానాలు మారాయి.. కానీ రైతు హృదయం మాత్రం మారలేదు. భూమిని తల్లిగా భావించడం,పంటను పిల్లలుగా చూసుకోవడం,ప్రకృతిని దేవుడిగా నమ్మడం వంటివి తెలంగాణ రైతు జీవితంలోని శాశ్వత సత్యాలుగా నిలిచాయి.కాలం ఎలా మారినా తెలంగాణ రైతు గౌరవం మాత్రం ఎప్పటికీ తగ్గదు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్య పునాది

(మొదటి పేజీ తరువాయి)

వరుకు పోస్టల్ వ్యాలెట్ వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఈ సదుపాయాన్ని విని యోగించుకోవాలని ఉద్యోగులకు సూ చించారు. తమ ఎన్నికల వధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాఫీతో పాటు ఈపిఐసి ఐడి కార్డు, జీరాక్స లేదా ఏదైనా గుర్తింపు కార్డు జ తచేసి సబందిత ఎన్నికల అధికారికి సమర్పిస్తే వారు ఇచ్చే ధృవీకరణ పత్రం అనంతరం పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తారన్నారు. బ్యాలెట్‌ను నిర్దేశించిన కవర్‌లో ఉంచ అక్కడ ఏర్పాటు చేసిన డ్రా బాక్స్‌లో వేయాల్సి ఉంటుం దన్నారు. విధులు నిర్వయించే వారు తప్పక పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు.

## పోరాటాలతోనే బిసి రిజర్వేషన్ సాధిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేశ్ మాట్లాడుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అఖిల పక్ష కమిటీ ఏర్పాటు చేయాలని, 42శాతం బీసీ రిజర్వేషన్ ప్రకటించే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలోని బీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.వీరస్వామి, నాయకులు దామర ఉపేందర్, కొత్తూరు రమేశ్, దొనికెన కుమారస్వామి, అనపురం వెంకన్న, కొదునూరి సుధాకర్, సాదు రాములు, మామిండ్లపల్లి నగేశ్, గంధం చంద్రమూర్తి, పి.భాస్కరాచారి, పి.శ్రీను, వి.సోమేశ్వర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న యువ నాయకుడు శ్రీకాంత్




**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండలంలోని కాంతనపల్లి గ్రామంలో మెడికల్ క్యాంప్ వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో ఆదివాసీ విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బకట్ల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సౌకర్యం స్వచ్ఛంద సంస్థలను ఊరికి పిలిపించి గ్రామంలో అనారోగ్యంతో ఉన్న ప్రజలకు జ్వరంకు సంబంధించిన వ్యాధులకు స్వచ్ఛంద సంస్థ డాక్టర్లను పిలిపించి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ అభివృద్ధి కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలని, చదువుకున్న వారిని ఎన్నుకోవాలని అన్నారు. కాంతనపల్లి గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కారం కోసం అందరం కలిసి పనిచేద్దామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు యువతకు అందేలా కృషి చేస్తామన్నారు. గ్రామ పెద్దలు, యువత, ఉద్యోగులు అన్ని కులాల వారు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సూర్య



**ప్రజాపక్షం/ములుగు:**ములుగు నియోజకవర్గంలోని మల్లంపల్లి మండల కేంద్ర గ్రామ వాస్తవ్యులు గొర్రె కుమారస్వామి తండ్రి గొర్రె రాజ మరణించగా వారి పార్థీవదేహాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ఆదివారం సందర్శించి ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నియోజకర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్‌రెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పసరలో ఫుట్ పాత్ క్లియర్ కార్యక్రమం

## ఎస్ఐ నాగరాజు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామంలో ప్రజలకు అవరోధంగా మారుతున్న ఫూట్‌పాత్ ఆక్రమాణలను తొలిగించె చర్యలు చేపట్టారు స్థానిక ఎస్ఐ నాగరాజు అధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు ప్రధాన రహదారుల వెంట వ్యాపారులు దుకాణదారులు ఏర్పాటు చేసిన అనాధికారిక స్టాల్ ను బోర్డులను పోలీస్ అధికారులు తొలిగించారు ప్రజలకు రాకపోకలకు ఇబ్బందుల లేకుండా వుండాలిని తెలిపారు ఎవరైన అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు.

# సర్పంచ్ బరిలో ఉన్నత విద్యావంతుడు



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బరిలో నిల్చున్న ఉద్యమకారుడు దబ్బగాట్ల శ్రీకాంత్, ఆదివాసీ విద్యార్థి సంఘంలో సామాన్య కార్యకర్తల పని చేసుకుంటూ నిత్యం ఆదివాసీ హక్కుల కోసం పాటుపడుతూ ఏఎస్‌యూ ఏటూరునాగారం కాలేజీ అధ్యక్షుడుగా అనంతరం ములుగు జిల్లా ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తూ నవంబర్ 27న కాకతీయ యూనివర్సిటీలో జరిగినా తెలంగాణ స్టేట్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షులుగా ఉన్న శ్రీకాంత్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం జరిగింది. శ్రీకాంత్ 2012 సంవత్సరం నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏఎస్‌యూలో కీలకపాత్ర పోషిస్తూ ఆదివాసీ విద్యార్థుల సమస్యల పైన పోరాటం చేస్తూ ఆదివాసీ సమాజంలో మార్పు రావాలంటే విద్యను ప్రధాన ఆయుధం చేసుకోవాలని, ఎంఏ ఆర్కియాలజి చదివి ప్రస్తుతం విద్యార్థులకు రోల్ మోడల్‌గా ఉన్నాడు, విద్యార్థి సమస్యలపైన గళమెత్తిన శ్రీకాంత్ కంతనపల్లి గ్రామంలో ప్రాజెక్టు కట్టడం వలన తీవ్రమైన నష్టం కలుగుతుందని పసిగట్టి ఏఎస్‌యూ సంఘాన్ని ఆయుధం చేసుకొని ధర్నాలు, ర్యాలీలు చేసి ప్రాజెక్టుని నిలిపివేయడంలో కీలకపాత్ర పోషించారు. ఏఎస్‌యూ సంఘాన్ని బలోపేతం కోసం కాలేజ్ యూనివర్సిటీ ఎస్ఎంహెచ్ హాస్టల్‌లో కమిటీలు వేస్తూ ములుగు జిల్లాలో ఏఎస్‌యూని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాడు. ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా నిలబడినా శ్రీకాంత్‌కు తమ గ్రామ ప్రజలు ఒక్క అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి కమిటీ విన్నవించుకుంటుంది. కాంతనపల్లి గ్రామ ప్రజలారా ఒక్కసారి ఆలోచన చేయాలని, నిస్వార్థంగా పనిచేసే యువకులకు ఒక అవకాశం ఇవ్వాలని, ఊరిలో ఉన్న ఉద్యోగుకలు రాజకీయ నాయకులకు రైతులకు మహిళలకు అందరికి పేరు పేరునా విన్నవించుకున్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లిజిల్లా కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞనిక ప్రదర్శన,ఇన్స్పైర్ మేళాలో మహాదేవపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి మూడు బహుమతులు గెల్చుకున్నట్లు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు మద్దు మధు తెలిపారు. ఈ నెల 5,6వ తేదీలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన లో భాగంగా మల్టీపర్పస్ డ్రమ్‌సీడర్ అనే ఎగ్జిబిట రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.అదే విధంగా మిషన్ బగీరథ వాటర్ ట్యాంక్ క్లీనర్‌తయారు చేసిన అక్షిత్‌సాయి రెండవ బహుమతి,ఆంటీ స్లీప్ అలారం తయారు చేసిన చరణ్,ట్రైన్ నుండి కరెంట్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టు తయారు చేసిన ఎస్‌కే ఆజాన్‌లకు మూడవ బహుమతి లభించినట్లు తెలిపారు.విద్యార్థులు విజయవంతంగా నిర్వహించి బహుమతులు పొందిన ప్రాజెక్టులకు గైడ్‌గా వ్యవహరించిన పాధ్యాయుడు మద్దు మధు మాట్లాడుతూ రాష్ట్రస్థాయికి ఎంపికైన దత్తసాయి నిర్వహించిన ప్రాజెక్ట్ మల్టీపర్పస్ డ్రమ్‌సీడర్ పరికరం రైతులు వరి,పత్తి,మక్కలు మొదలగునవి నాటేటప్పుడు ఎదుర్కొనే సమస్యలకు పరిశ్కారం చూపుతుందని అధిక దిగుబడి వస్తుందని అన్నారు.ఈ సందర్భంగా విజేతలకు ఉపాఠశాల ప్రధానోపాధ్యాయుడుజి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సరిత, సుధారాణి, సరితా దేవి, ఒలి పాష, వీరేశం, సమ్మయ్య, రజిత, ప్రసూన, లీలారాణి, శ్రీనివాస్, వసుధ ప్రియ, శాహెదాబేగం, దీపిక, పూర్ణిమ, అజ్మత్ పాష, అంజనేయులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# పల్లె పల్లెల్లో మైకుల మోతలు



**ప్రజాపక్షం/గూడూరు:** స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల పాటలతో పల్లెలు మైకుల మొతలతో దద్దరిల్లిపోతున్నాయి అభ్యర్థులు ప్రచారాలు జోరుందుకున్నాయి. బోల్లెపల్లి గ్రామంలో బట్టు సారయ్య బానోత్ మహేష్ ప్రచారం జోరుగా సాగించగా కొనసాగించారు.నాయక పల్లి గ్రామంలో గుండెల వీరన్న ప్రచారం నిర్వహించారు.తీగలవేణి గ్రామంలో బిజెపి బలపర్చిన అభ్యర్థి సోలం సాంబయ్య గ్రామంలో తిరుగుతూ ప్రతి ఇంటికి ఓటు వేసి నన్ను గెలిపిచాలని ప్రజలను కోరారు.అదే గ్రామంలో ధరావత్ రాజు ధరావత్ బాలు ధరావత్ జ్యోతి హెమ్లనాయక్ తీగలవేణి గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని అభ్యర్థులు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గోన్ని అభ్యర్థులు వచ్చిన గుర్తులను ప్రచారం చేసుకుంటూఆ గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లును కోరారు.పాటిమీద తండా గ్రామంలో దారావత్ వీరున్న బానోత్ రమేష్ గోవిందపురం బానోత్ రమ భగవాన్ ప్రచారాలు నిర్వహించారు.దుబ్బ గూడెం గ్రామంలో ధారావత్ బాలాజీ నాయక్ ఈసందర్భంగా బాలజీ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాను.రెండో సారి దుబ్బ గూడెం గ్రామ ప్రజలు రెండోసారి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ది చేసి చూపిస్తానని అన్నారు. ఐదు సంవత్సరాలు టిఆర్ఎస్ పాలలో ఇబ్బందులు ఎదుర్కోని ప్రజలకు అభివృద్ధి చేశాను గ్రామ ప్రజలు గెలిపిస్తారని కోరుతున్నాను మండలంలో అభ్యర్థులు ప్రసన్న చేసుకోవడం కోసం అనేక తమ సోంత మేని ఫెస్టోకూడిన పత్రాన్ని విడుదల చేసి ఓటర్లు ఆకర్షించుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# పరమశివుడికి మహా జలాభిషేకం

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా కేంద్రంలో శివుడి జన్మనామమైన మార్గశిర అర్థ నక్షత్రం రోజున నగరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆదివారం రోజున నాయకపు వాడ జాతీయ రహదారిపై భక్తులు కోలాట నృత్యాలు ప్రదర్శిస్తూ కలశాలతో శివనామ స్మరణ చేస్తూ పరవశించిపోయారు. జిల్లా కేంద్రంలో పురవీధుల గుండా నిర్వహించిన ర్యాలీ అనంతరం నగరేశ్వర స్వామి ఆలయానికి భక్తులు చేరకున్నారు. ఎంతో అత్యంత ప్రీతికరమైన ఈ రోజున శివయ్యకు భక్తులు ఓం నమశివాయ అంటూ నినదీస్తూ గర్బ గుడాల్లో శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న శివ భక్తులకు శివాలయ ఉత్సవ కమిటీ తీర్థ ప్రసాదాలను అందించారు. సుమారు 800 మందికి పైగా శివ భక్తులు పాల్గొనగా వారికి అన్ని రకాల ఏర్పాట్లను ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. అర్థ నక్షత్రంలో బోళా శంకరుడు శివతాండవం చేస్తుండగా జలాభిషేకం చేసిన భక్తులు కోరిన కోరికలు తీరుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు సిరికొండ బలరాం, అధ్యక్షులు గందె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాదం కుమార్, కోశాధికారి గంగిశెట్టి శ్రీనివాస్, సలహాదారులు చింతనిప్పుల బిక్షపతి, గంద్రకోట కుమార్, గొల్లపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు ఎల్లావుల అశోక్, వాండుకోత్ జ్యోతి, దిడ్డి రాజ్ కుమార్, తుమ్మ అమర్నాథ్, గంగిశెట్టి రాజ్‌కుమార్, గాదం దేవేందర్, సుంకరి రవీందర్, బరపాటి శోభా, కార్యదర్శులు చెంచు రమేష్, కొమురవెల్లి సతీష్, వలుపదాసు మమత, కార్యవర్గ సభ్యులు కొమురవెల్లి రమేష్, అడ్డగూరి మహేందర్, చీదర్ల రాజేందర్, సూర్యదేవర విశ్వనాథ్, కొత్తపల్లి పోషన్న, పులి ప్రకాష్, మెరుగు రమేష్, కంది జీవన్ రెడ్డి, సూర కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హోరు సుమలత జోరు

## ప్రచారంలోకి దూసుకుపోతున్న భూక్యసుమలత

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలోని పస్రా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి భూక్య సుమలత ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని అడుగుఅడుగునా జనాలు స్వాగతం పలుకుతున్నారని నన్ను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ పంచాయతిని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దితానాని గ్రామంలో ఎలాంటి సమస్య వున్న వాటిని పరిష్కరించేందుకు అందుబాటులో వుంటానని అభివృద్ధి ప్రజాసేవ ప్రధాన లక్ష్యంగా మార్పు కోసం కాంగ్రెస్ బరిలో భూక్య సుమలత వుంటానని హామి ఇవ్వడం జరిగింది.

# శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే కఠన చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/గూడూరు:**స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా శాంతి భద్రతలకు విఘూతం కలిగిస్తే కఠన చర్యలు తీసుకుంటామని గూడూరు సిఐ సూర్యప్రకాశ్ హెచ్చరించారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొల్లెపల్లి నాయక పల్లి తీగలవేణి తదితర గ్రామాలతో సిఐ సూర్యప్రకాశ్ ఎస్ఐ గిరిధర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారాలను పర్యవేక్షించారు.ఈసందర్భంగా సిఐ సూర్యప్రకాశ్ మాట్లాడుతూ గ్రామాలలో స్థానిక సంస్థలు ఎన్నికల జరుగుతున్నందున ఎలాంటి అల్లర్లు చేయాకూడదని అన్నారు. 41 గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గ్రూపులుగా ఎక్కడ కనిపించవద్దని అన్నారు. చాలా మంది యువత ప్రచారాల్లో పాల్గొనప్పుడు ఇరువురు తగాదాలకు దిగుతున్నారని ఒక వేళ కేసు నమోదు చేస్తే భవిష్యత్తులో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు రావని రాజకీయంగా సైతం ముందుకు వెళ్లలేరని ఆయన అన్నారు. ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థులు అసభ్య పదజాలం వాడకుండా ఇతరులపై దూషించే మాటలు మాట్లాడకుండా సామరస్యంగా ముందుకు వెళ్లాలని శాంతి భద్రతలకు విఘూతం కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని అన్నారు. మండలంలో ఎక్కడైనా డబ్బు మధ్యానికి ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చేసి కటకటాల్లోకి నెట్టడం జరుగుతుందని హెచ్చరించారు

# రాష్ట్రస్థాయికి ఎంపికైన గ్రీన్‌వుడ్ విద్యార్థులు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం మండల కేంద్రంతోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 5,6 తేదీలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ త్రిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని ఎస్ నైసీ,వై మధుప్రియ తయారు చేసిన రిక్రియోషన్ మ్యాథమెటిక్స్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.అదే కాకుండా ఎనర్జీ ప్రదర్శనతో సిహెచ్ ఆమని,కే సాత్విక,రెండవ బహుమతి,ఎమర్జింగ్ టెక్నాలజీ తయారు చేసిన శ్రేయస్ దేబనాథ్,సిహెచ్ నిషిత్ రెడ్డి మూడవ బహుమతి అందుకున్నారని తెలిపారు.విద్యార్థులు తమ మేధస్సుతో సమాజానికి ఉపయోగపడే విధంగా ఆవిశ్కరణలు చేసారని విజేతలకు జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ బహుమతులు అందజేసారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి విజయవంతంగా ప్రదర్శనలు తయారు చేయడంలో ప్రోత్సహించిన సైన్స్ గైడ్ ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఆకు తోట రాజ్ కుమార్ అభినందించారు.

# సాయి ఈశ్వరాచారి బలిదానంతోనైనా ఐక్యంగా ఉండండి

## పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్



**ప్రజాపక్షం/కేయూక్యాంపస్ :** బిసిలకు విద్య,ఉద్యోగ, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్లు అమలుకు అడ్డంకిగా మారిన కేంద్ర ప్రభుత్వం వైఖరిని ఎండగట్టాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బలిదానం చేసుకున్న తోలి బహుజన ఉద్యమకారుడు సాయి ఈశ్వరా చారికి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పాస్ అధ్యక్షుడు మల్లేశ్వర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలుకు అడ్డంకిగా న్యాయస్థానాలకు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నబిసివ్యతిరేక విధానాలకు నిరసనగా, రిజర్వేషన్లు అమలు కాకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్ మొండి వైఖరిని తట్టుకోలేక, 94ఏళ్లుగా బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని భరించలేక, ఒంటిపై పెట్రోల్ పోసుకొని బలిదానం చేసుకున్న బిసి, విశ్వకర్మ బిడ్డ సాయి ఈశ్వరా చారి మరణంబిసిసమాజాన్ని కలచివేసిందని అన్నారు. నాడు స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం శ్రీకాంత చారి తోలి తెలంగాణ ఉద్యమకారుడు అయితే, అదే సామాజిక వర్గానికి చెందిన సాయి ఈశ్వరా చారి తోలి బహుజన ఉద్యమకారుడని వారి స్ఫూర్తి వెలకట్టలేనిదని ,వారిని కన్న విశ్వకర్మ జాతికి తెలంగాణ ఋణపడి ఉందని కొనియాడారు.తొలి బహుజన ఉద్యమకారుడు సాయి మరణంతో కళ్లుతెరచి,బిసిలు ఐక్యంగా ఉండి,రిజర్వేషన్ల అమలకు కేంద్రంతో పోరాటం చేసే విధంగా కాంగ్రెస్ పై ఒత్తిడి తెవాలని పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ విజ్ఞప్తి చేసారు.కార్యక్రమానికి గౌరవ అతిథిగా దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య బి సురేష్ లాల్ విచ్చేసి మాట్లాడుతూ రిజర్వేషన్స్ సాధన కోసం ఆత్మహత్యలు పరిష్కారం చూపవని, గాంధేయ వాదంతో పోరాడి బిసిలకు న్యాయంగా రావాల్సిన హక్కులను సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, జిల్లా కార్యదర్శి గోడిశాల సత్యనారాయణ, పాస్ జిల్లా నాయకులు సాంబమూర్తి, వీరాచారీ, వేమన,కంజర్ల నరసింహ రాములు, ప్రనూప్ తదితరులు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.

# దివ్యాంగ విద్యార్థికి రూ. 20,000 ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విద్యఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాలు సందర్భంగా వడ్డేపల్లి లోని ఆ సంస్థ కార్యాలయంలో టిఎన్జీవోస్ కాలనీ లో నివాసం ఉంటున్న నిరుపేద, దివ్యాంగ విద్యార్థి ఒసుకుల హరీష్ వైద్య ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ నుండి రూ. 20,000 ల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ మాట్లాడుతూ గత కోవిడ్ సమయంలో హరీష్ ఎడమ కాలు ఇన్ఫెక్షన్ గురి కావడం వల్ల తప్పని పరిస్థితిలో తొడ వరకు కాలు తీయాల్సిన పరిస్థితులు వచ్చాయని, దాంతో వైకల్యం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితులు దెబ్బతిని మానసింగా కృంగిపోయాడని తెలుసుకొని ఫౌండేషన్ సభ్యులు, దాతల సహకారంతో ఆర్థికంగా చేయూతనివ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు కలకోట్ల నరేందర్, ఆకునూరి విద్యాదేవి, బిట్ల అంజనీదేవి, ఎం. విద్యారాణ, చింతల కమల, గజ్జెల స్వరూప, మండల వెంకట్రాజం, గజ్జెల విష్ణుమూర్తి, రాధికా నరేన్, హాసిని, కదుదుల సోమయ్య, కందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్‌మెంట్‌లో పవర్ బిఐ కీలకం

## ఎన్ఆర్ఐ నవకిరణ్ దండు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ఐటీ రంగంలో రాణించాలంటే పవర్ _ బీఐ టూల్ ఎంతో కీలకమైందని ఎన్నారై నవకిరణ్ దండు తెలిపారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ కామర్స్ సెమినార్ హాల్లో ఎంబీఏ ఫైనలియర్ విద్యార్థులకు బిసినెస్ స్కిల్స్ పై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ లాంటి ప్రధాన కంపెనీల్లో ఉద్యోగ మెళకువలపై నవ కిరణ్ వివరంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సరైన స్కిల్స్ లేకుండా ఉద్యోగాలు సాధించలేమని తెలిపారు. వివిధ కంపెనీలలో రాణించాలంటే స్కిల్స్ డెవలప్ చేసుకోవాలన్నారు. వివిధ ఐటీ కంపెనీలు ఏ విధమైన స్కిల్స్, టూల్స్ ఉపయోగిస్తారు అనే వాటిపై ఉదాహరణలో విద్యార్థులకు నవకిరణ్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు తగిన సమాచారం, అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్ లో కేయూ ఎగ్జామినేషన్ కంట్రోలర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్, సీడీసీ డీన్ ప్రొఫెసర్ వరలక్ష్మి , హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, అండ్ ప్రిన్సిపల్, యూసీబీఎం ప్రొఫెసర్ అమరవేణి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నర్సింహచారి, అసోసియాటి ప్రొఫెసర్ పనింద్రకుమార్ లతో పాటు సుమారు 350పైగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** సకల సామాజిక రంగాల్లో పెరిక కులస్తులు అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ పెరిక కుల రాష్ట్ర కమిటి కృషి చేస్తుందని, ప్రభుత్వ పెద్దల సహకారం తీసుకొని ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి అందులో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మించి పెరిక కుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రం పెరిక వాడ ప్రతాపరుద్ర ఫంక్షన్ హాల్ లో దిడ్డి నరేందర్ అధ్యక్షతన జరిగిన వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కమిటి ఎన్నిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐక్యత ద్వారనే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్ర కమిటి చొరవతో పెరిక కుల ప్రజలను విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాజకీయ రంగంలో బి.సి వాటా కోసం జరిగే పోరాటంలో పెరిక కులస్తులను ముందుంచుతామని రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మి నారాయణ అన్నారు.

**పెరిక కుల వరంగల్ జిల్లా కమిటీ**

వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్, అధ్యక్షుడుగా అచ్చ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చింతం యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్, కోశాధికారిగా బేరె శంకర్, ఉపాధ్యక్షులుగా బేరి శరత్, బిళ్ళ కిషోర్, అక్కల రమేష్, ప్రచార కార్యదర్శిగా పోతరాజు రాజేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా నంద్రె అమర్, సంయుక్త కార్యదర్శిగా బొలుగొడ్డు ప్రభాకర్, న్యాయ సలహాదారుగా బరుపటి రవిరాజు, మీడియా ప్రతినిధిగా ముద్దసాని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుంచు జగదీష్, కానుగంటి రాజు, బేర కిషన్, బిల్లా రమేష్, గౌరవ సలహాదారుగా సుంచు కట్టమల్లులను ఎన్నుకున్నారు.

**పెరిక కుల హనుమకొండ జిల్లా కమిటీ**

హనుమకొండ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా న్యాయవాది, సామాజిక ఉద్యమకారులు సాయిని నరేందర్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బోల్ల వీరప్రతాప్, ఉపాధ్యక్షులుగా వనపర్తి రాజన్న, కెత్తె రవి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అచ్చ పరమేశ్వర్, కోశాధికారిగా పూజారి జితేందర్, ప్రచార కార్యదర్శిగా ఆడిటర్ పూజారి సత్యనారాయణ, కార్యదర్శులుగా సంగని సాంబయ్య, ఆక జగదీష్, ప్రచార కార్యదర్శిగా అప్పని వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ నాయకులకు ప్రొఫెసర్ వద్దే రవీందర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మి నారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి రంగా రావు, కర్రె సురేందర్, అసోసియేట్ అధ్యక్షులు సంగని హరికిషన్, కోట మల్లికార్జున్, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బుయ్యాని శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పని సతీష్, ములుగు జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయ కుడు చిడెం మోహన్ రావు, చింతం రమేష్, మీశెట్టి రాజేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులు తాడిశెట్టి క్రాంతి కుమార్, వల్లాల జగన్ గౌడ్, తదితరులు అభినందనలు తెలిపారు.

# కాపు పరపతి సంఘంలో ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు మున్నూరు కాపు పరపతి సంఘం పద్మాక్షి రోడ్డు రాతి దర్వాజా దగ్గర గల భవనము లో ఉచిత డయాబెటిస్, బిపి, ఎముకల సాంద్రత పరీక్ష కాకాని కాలనీలోని ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 200 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం అధ్యక్షులు తోట ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కను కుంట్ల రవికుమార్,కోశాధికారి బొల్లం అశోక్, ఉపాధ్యక్షులు బండారి మహేందర్, సహాయ కార్యదర్శి పోలులక్ష్మ ణ్, కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శ్రీనివాస్, వేపశెట్టి రాజయ్య, మంద రాకేష్, కర్రు మనోజ్ కుమార్, మిరుకుల రేవంత్, ఆడిటర్ గందె మధు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రాధిక శ్రీనివాస్

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం గ్రామం మరింత ముందుకు సాగాలంటే ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని కటుకూరి రాధిక శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యువతకు అవకాశాలు మహిళలకు భద్రత రైతులకు సాయం వృద్ధులకు ఆదరణ ప్రతి వర్గానికి చేయూత అందించే కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధి వారి ఏకైక ఎజెండాతో అభ్యర్థిగా బరిలో నిలిచానాని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చే పథకాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో ప్రతి ఇంటికి చేరేలా చూస్తామని వెల్లడించారు. పంచాయతీ నిధుల పారదర్శక వినియోగం నీరు సుబ్రమణ్య గ్రామం యువతకు క్రీడ వేదికలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మహిళల కోసం ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించేలా అనేక అంశాలపై కేంద్రీకరించి పనిచేస్తానని తెలిపారు. గణపురం అభివృద్ధి కోసం వస్తున్న ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి కటుకూరి రాధిక శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# ఆత్మకూరు మండలంలో జోరుగా ప్రచారం

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో హోరహోరిగా సర్పంచ్ అభ్యర్థిగా నిలబడినటువంటి వ్యక్తులు ప్రచారం ముమ్మరం చేశారు. మండలంలో వివిధ పార్టీలు బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు ఆయా పార్టీల కార్యకర్తలు మండల నాయకులతో కలిసి వాడ వాడన ఇంటింటి ప్రచారం చేస్తూ నేను గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నాను, మేము వార్డ్ మెంబర్లుగా పోటీలో ఉన్నాము మీ యొక్క అమూల్యమైన ఓటును మాకు వేసి గెలిపించగలరని ప్రార్థిస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు నేను గ్రామానికి అన్ని విధాల సహాయ సహకారాలు చేస్తూ ప్రజాసేవలో నిమగ్నమవుతామని, పార్టీలకతీతంగా సేవలు చేస్తామని హామీలు ఇస్తున్నారు.

# 9న ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసన-సభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** డిసెంబర్ 9న ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీన విజయ్ దివాస్‌గా ఘనంగా నిర్వహించుకోవాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజు కేసీఆర్ గారు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని కేటీఆర్ గుర్తుచేశారు. నవంబర్ 29న దీక్షా దివాస్‌ను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని వి జయం సాధించిన రోజుగా 'విజయ్ దివాస్' పేరుతో పం డుగలా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చిందన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ, మహిళా సంఘం అధ్యక్షురాలు గుంటి రమ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేపలు పట్టే వృత్తి బెస్తవారిదేనానడం మన కులాన్ని అధికారికంగా ప్రకటించడం మన అందరికీ గర్వకారణమన్నారు. ఎందుకంటే మన వృత్తిని మనకు కాకుండా చేస్తున్న ఇతర కులాల పోటీ నుంచి మన వృత్తిని గుర్తించడం మనకు సంతోషమని, అనాదిగా చేపల వృత్తిపై ఆధారపడి బతుకుతున్న బెస్తలకు ఉపాధి అవకాశాలు లేక సరియైన చెరువులు లేక జీవన భృతి కష్టమవుతుందని, ఇప్పటికైనా మనమందరం కలిసి మన కులాన్ని మన వృత్తిని బ్రతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాత ముత్తాతల నుండి నియోజకవర్గంలోని ప్రతి చెరువులో మనకు సభ్యత్వం ఉండేది. ఈరోజుల్లో ఏ చెరువులో సభ్యత్వం లేకుండా ఉన్నామని, ఇప్పటికైనా మన కుల సభ్యులకు చెరువులలో సభ్యత్వం, చేపలు అమ్ముకోవడానికి మార్కెట్ సదుపాయం కల్పించాలన్నారు. ప్రచార కార్యదర్శి సుదర్శన్, దుర్గస్వామి, కేదారి, శ్రీనివాస్, సాంబయ్య, శ్రీనివాస్, మహిళా సంఘం సభ్యులు రేఖ, రజిత, శైలజ, సుజాత, మాధవి, నాగమణి, స్వరూప, లలిత, భారతమ్మ, అనురాధ, విజయ పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై అవగాహన: ఎంపిడిఒ



**ప్రజాపక్షం / వేలేరు :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలలో పోటీచేసే సర్పంచ్,వార్డు సభ్యులకు ఆదివారం ఎన్నికల నియమావళిని గూర్చి రైతువేదికలో ఎంపిడిఒ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ ఆర్థిక లావాదేవీల లెక్కలు పకడ్బంధిగా ఎన్నికల అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో ఎన్నికల అధికారులు,సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి మాచెర్ల కనుకరాజు సస్పెన్షన్

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన మాచెర్ల కనుకరాజును బిఆర్ఎస్ పార్టీనుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆపార్టీ మండలఅధికార ప్రధినిధి మారబోయిన రాజు,పీచర గ్రామశాఖ అధ్యక్షుడు పోలు తిరుపతి తెలిపారు.ఆదివారం పీచర గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే,మాజీఉపముఖ్యమంత్రి డి,టి రాజయ్య ఆదేశాలమేకు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందు పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపుతూ ఇంకా ఎవ్వరైనా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎవ్వరినైనా పార్టీ నుండి సస్పెండ్‌చేయడం జరుగుతోందని తెలుపుతూ ఆదివారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాజీజడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు,మాజీకోఆప్షన్ సభ్యుడు జానీ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు మరిజె నర్సింగారావు,జానీ,మారబోయిన రాజు,పోలు తిరుపతి పాల్గొన్నారు.

# బాధితుడి సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాపక్షం/కమలాపూర్:**ప్రజా సమస్యల పరిష్కారం ఎన్నికల ఎజెండా కాదా..? గన్నారపు సరోజన 5వ రోజు రిలే దీక్షలకు కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు సరోజన మద్దతు తెలిపారు. కమలాపూర్ లోని 12వ వార్డులోని మొగిలిచర్ల లచ్చవ్వ ఇంటికి ఉన్న దారిని 2021 జూలైలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మొగిలిచర్ల బిక్షపతి, మొగిలిచర్ల లచ్చవ్వ, శిరీష, విలాస్ కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడిచేసి అక్రమంగా వారి ఇంటి దారిని ఆక్రమించి గోడ నిర్మాణం చేసుకున్నాడు. ఈ విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదైనప్పటికి నిందితులను శిక్షించలేదని, స్థానిక ఎమ్మార్వో, ఎంపిడిఒ, పంచాయతీ సెక్రటరి అనేకసార్లు కలిసి మా ఇంటికి దారిని పునరుద్ధరించమని వేడుకున్నప్పటికి న్యాయం జరగలేదని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కలిసి మాకు న్యాయం చేయగలరని కోరితే కూడా న్యాయం జరగలేదని, ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలక ఘట్టం కనుక విధిలేని స్థితిలో మా ఓట్లు కావాలి కానీ మా సమస్య పరిష్కరించేలా అని పంచాయతీ ఎన్నికల సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు డిసెంబర్ 3వ తేది నుండి రిలే దీక్షలకు పూనుకోని వీళ్ళ దగ్గరకు ఓట్లు కోసం వచ్చే సర్పంచ్ అభ్యర్థులను మాకు న్యాయం చేసిన వారికే ఆ ఓట్లు వేస్తామని ప్రకటించారు. కానీ సర్పంచులు, వార్డు మెంబర్లు సమాధానం చెప్పకుండా వెళ్ళిపోతున్నారు తప్ప ఇంత చిన్న విషయాలను పరిష్కరించలేదని ఈ అభ్యర్థులు భవిష్యత్తులో ప్రజలకు వచ్చే సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రజలందరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది.

# ఒసి చలో వరంగల్ సింహగర్జన

## బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ నర్సంపేట:**ఒసి చలో వరంగల్ సింహ గర్జన బహిరంగ సభ జనవరి 11న నిర్వహించడం జరుగుతుందని, ఒసి కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఒసి జెఏసి రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డిఅన్నారు. నర్సంపేట పట్టణంలోని రెడ్డి పంక్షన్ హాల్‌లో కార్యాలయంలో ఆదివారం ఒసి సింహ గర్జన సభ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటులో కంది గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒసి జెఏసిరాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పాల్గొని చలో వరంగల్ ఒసి సింహ గర్జన బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, మార్వాడి, కమ్మ, వెలుమ కులస్తుల ఓసిల బీద బడుగు వర్గాల ప్రజలకి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ, రాష్ట్రస్థాయి ఒసి ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండాలన్నారు. విద్యా,ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్ల్యూఎస్ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ చారి కి ఆదాయపరిమితి ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలి . ఓసి విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 నుండి 70 కి తగ్గించాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకములు ఓసి ఈడబ్ల్యూఎస్ వర్గాలకు వర్తింపచేయాలి, ఓసి జనాభా ప్రతిపాదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని పలు డిమాండ్లు ప్రభుత్వానికి ప్రకటిస్తూ 11 జనవరి ఆదివారం సాయంత్రం 03:00 గంటలకి ఓసి కుల బాంధవులు లక్ష మందితో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానం హనుమకొండ యందు చలో వరంగల్ ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర యాకుబ్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్లు రావు, వడ్డే చిరంజీవి, దుబ్బ శ్రీనివాస్ గుప్తా, శింగిరికొండ మాధవ శంకర్ గుప్త, మేడవరపు కమలాకర్ రావు, ముదుంబై మాధవాచార్యులు, చకిలం కృష్ణమూర్తి గుప్తా, దుబ్బ రమేష్ గుప్తా, బండారుపల్లి చెంచారావు పల్లె శ్రీనివాస్ రెడ్డి, దోమ కుంట్ల ప్రకాష్, మద్దెన పెల్లి ఉపేందర్ గుప్త, శింగిరికొండ రవీందర్ గుప్తా, బొమ్మన పెల్లి కేశవరెడ్డి, మోతే సంపత్ రెడ్డి, బొద్దిరెడ్డి నరసింహారెడ్డి, బత్తుల శ్రీనివాస్ రెడ్డి, జంగా తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సాయి ఈశ్వరాచారి ఆశయ సాధన సభతో ఘన నివాళి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ బిసి మహాసభ ఆధ్వర్యంలో బిసి హక్కుల కోసం మరుడైన సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ రౌండ్ టేండ్ సమావేశం హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిశ్వర చారి చిత్రపటానికి ప్రొఫెసర్ వెంకటనారాయణ, ప్రొఫెసర్ సారంగపాణి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధీర్, మాజీ తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ బిసి మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ , కోకన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి, బిసి ఉద్యోగ సంఘాల అసోసియేషన్ కన్వీనర్ బుసిగొండ ఓంకార్, బిసి సంఘాల నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బుట్టి శ్యామ్, అడ్వకేట్ వివేక్, వేణుమాధవ్, సుధీర్, రామారావు, టిఆర్పి పార్టీ వరంగల్ అధ్యక్షుడు సంపత్ పటేల్ , రామారావు, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షుడు పానుగంటి శ్రీధర్, మైనార్టీ నాయకులు నయీమ్, అంజద్ మీర్జా , కత్తరశాల దామోదర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రొఫెసర్ వీరస్వామి, డాక్టర్ కూరపాటి రమేష్ ప్రొఫెసర్ రాములు, మల్లేశం, తదితరులు సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భవిష్యత్తులో బిసి లకు రాజ్యాధికారం సాధించి వారికి నివాళులర్పిస్తామని, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి బిసికి ఓటు వేసి అత్యధిక స్థానాలు సాధించి సాయి ఈశ్వర చారికి ఆ గెలుపును నివాళులుగా ఇద్దామని తీర్మానించారు. పార్లమెంటు శీతాకాల సమావేశంలో బిసి బిల్లును ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ప్రైవేట్ బిల్లునున్న ఏర్పాటు చేసిబిసి రిజర్వేషన్లను సాధించాలని రాజ్యాంగ సవరణ ద్వారా షెడ్యూల్ తొమ్మిదిలో అమర్చి రాజ్యాంగబద్ధంగా బిసిలకు హక్కులను సాధించే విధంగా పోరాటం ముందుకు సాగాలని అన్నారు. త్వరలో 500 మందితో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామని సభ ఉమ్మడిగా ప్రతిపాదించింది. వివిధ రాజకీయ పార్టీలలో ఉన్నటువంటిబిసి ఎంపిలను, మంత్రులను, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను రాజీనామా చేసి ప్రత్యక్ష బిసి ఉద్యమాలకు వచ్చి బిసి హక్కులను సాధించాలని డిమాండ్ చేయడం జరిగింది. అందరూ కలిసికట్టుగా ఉంటేనేబిసి ఉద్యమం ముందుకు సాగుతుందని మన ం కోరుకున్న లక్ష్యాన్ని చేదించవచ్చని పలువురు మేధావుల అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ విధివిధానాలు ఏది ఉన్నప్పటికీ కూడా తాను బిసి ల కోసం ముందు ఉంటానని దాస్యం వినయ్ భాస్కర్ చెప్పారు. మేధావులు త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణతో ఢిల్లీ మెడలు వంచైనా బిసిలకు రావాల్సినటువంటి రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. త్వరలో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సాయి తేజ, జూగంటి రవీందర్, నలుబాల రవి కుమార్, నలుబోల సంజయ్, వివైఏ జిల్లా అధ్యక్షుడు నారాయణగిరి రాజు, కేడల ప్రసాద్, రాసూరి రాజేష్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పనికర గ్రామంలో ఎన్నికల హీట్

## ముందే పనులు మొదలుపెట్టిన అభ్యర్థులు



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని పనికర గ్రామంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఇంకా ఎన్నికలు జరగకముందే వార్డు సభ్యుల అభ్యర్థులు, సర్పంచ్ అభ్యర్థులు స్వంత ఖర్చులతో గుంతలు పూడ్చడం, రాకపోకలకు అడ్డంగా ఉన్న బండలను తొలగించడం, కొత్త బాటలు వేయించడం వంటి పనులతో బిజిబిజీగా మారారు. సాధారణంగా గెలిచిన తర్వాత చేసే అభివృద్ధి పనులు ముందుగానే జరుగుతుండడంతో గ్రామ ప్రజల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతుంది. ఈ ఉత్సాహం నిజమైన సేవ కోసమా? లేక ఓట్ల కోసం అతి తొందరపాటా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ముందస్తు పనుల హడావుడి పనికరలో చర్చనీయాంశంగా మారింది.

# ఉత్తమ సేవలందించిన హోంగార్డుకు ప్రశంసాపత్రం

**ప్రజాపక్షం/ఖానాపూర్:**వరంగల్ 63 హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు సత్కారం జరిగింది. విధుల్లో విశేష సేవలు అందించిన హోంగార్డు ఖానాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రాంబాబును గుర్తించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఏసిపి నాగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడి కుటుంబానికి మోకుదెబ్బ పరామర్శ

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన పూర్వ నర్సంపేట పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో చదివిన నారగోని సతీష్‌బాబు గుండెపోటుతో నవంబర్ 29న మరణించారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీ.శే సతీష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రూ. 10వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, బుధరావుపేట గౌడ సంఘం అధ్యక్షులు నారగోని పరమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చిర్ర కాంత్రి కుమార్ గౌడ్, కారోబార్ మమ్మూరి మహేస్ గౌడ్, సోమ నర్సయ్య గౌడ్, వల్లపుదాసు తిరుపతి గౌడ్, రెడ్డిమల్ల సుధాకర్ గౌడ్, రేసు పెద్ద వెంకన్న, న్యాయవాది నారగోని రమేష్, సతీష్, సోదరులు నారగోని శ్రీనివాస్, వేణు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల డిమాండ్లతో సోషల్ మీడియాలో చర్చ

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల ముందు ప్రజల సమస్యల జాబితా సోషల్ మీడియాలో వెల్లువెత్తుతోంది. ప్రధాన సెంటర్లలో అక్రమ దుకాణాలు తొలగింపు, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, అంగడికి ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన కూడళ్లలో ఆటో అడ్డాలు మార్చడం, బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పించడం, ప్రధాన రోడ్లపై ప్రమాదకర చెట్ల తొలగింపు, గల్లీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థులను స్పష్టమైన డిమాండ్ చేస్తున్నారు. పరిశుభ్రత, నీటి వినియోగ నియంత్రణ, సబ్‌సెంటర్ సదుపాయాల మెరుగుదలకు కూడా ప్రజలు ప్రాధాన్యం ఇస్తున్నారు. వీటిని పూర్తి చేసే సర్పంచ్ అభ్యర్థులపై తామే ఓటు వేస్తామంటూ నెక్కొండ ప్రజలు సోషల్ మీడియాలో ఏకగ్రీవంగా చెబుతున్నారు.

# ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎంపిడిఓ బాబు



ప్రజాపక్షం/కమలాపూర్:ఈనెల 11న జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వ హించాలని కమలాపూర్ ఎంపిడివో గుండె బాబు సూచిం చారు. కమలాపూర్ రైతు వేదిక యందు ఎన్నికల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్ లో విధులు నిర్వ హించే ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామాలలో గల పోలింగ్ స్టేషన్ లో ఎన్నికలు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారు లకు రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఎన్నికలు సజావుగా నడిచే విధంగా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునే విధంగా ఎన్నికల నిబం ధనల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి డివో మాట్లాడుతూ... మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా ప్రిసైడింగ్ అధికారులు ముందు రోజే ఎన్నికల సామాగ్రి తీసుకోని వారి కేటాయించిన పోలింగ్ అధికారులతో వారి యొక్క వారి కేటాయించిన పోలింగ్ అధికారులతో వారి యొక్క ఎన్నికల కేంద్రానికి చేరు కోవాలని, వాటికి సంబంధించిన ఏర్పాట్లన్నీ కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ విని యోగించుకునే వారు మండల కార్యాలయానికి వచ్చి దర ఖాస్తు ఫారాన్ని రిటర్నింగ్ అధికారుల నుండి తీసుకోని వారి ఓటు హక్కును మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విని యోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా కౌంటింగ్ ఏజెంట్లు గానీ, పోలింగ్ ఏజెంట్లు గానీ వారికి సంబంధించిన దరఖాస్తు ఫారాలు అవసరమైనచో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుండి పొందవచ్చునని తెలిపారు. రిటర్నింగ్ అధికారులందరూ మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ వేళలలో మీకు అందుబాటులో ఉంటారని సూచించారు.

## పంచాయతీ పోరులో బిసి అభ్యర్థినే గెలిపించాలి

ప్రజాపక్షం/భీమదేవరపల్లి : ముల్కనూర్ గ్రామ సెంటర్లో ఆదివారం బహుజన ముఖ్య నాయకులు సమావేశం బిసి జెఎసి ముల్కనూర్ మండల అధ్యక్షులు మండల సురేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిసి జెఎసి వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్డకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లా డుతూ అధికారంలోకి రాగానే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి, బిసిల ఓట్లను దండుకొని, అధికారంలోకి వచ్చాక బిసిలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, పార్టీ పరంగానైన 42 శాతం రిజర్వేషన్లను కల్పించకపోవడం, బిసి అభ్య ర్థులు పోటీచేసిన చోట రెడ్డి అభ్యర్థులను నిల బెట్టి, రెడ్ల రాజ్యం కోసం ఆరాటపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన బుద్ది చెప్పాలంటే 90 శాతం ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ, సమాజమంతా ఏకం కావా ల్సిన సమయం ఆసన్నమైందని, ముల్క నూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిసిల ముద్దుబిడ్డ దార్న శ్రీనివాస్‌కు బహుజన సమాజమంతా మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వడ్డకొండ వేణుగో పాల్ గౌడ్ పిలుపునిచ్చారు. జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ సోదరులను గెలిపించుకోవడం ద్వారా మన ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. బిసి విద్యావంతులు వేదిక హన్మకొండ జి ల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, మాజీ జెడ్‌పిటిసి వంగ రవీందర్ గౌడ్, బిసి జెఎసి జిల్లా నాయకులు కాసగాని అశోక్ గౌడ్, ఛాతీళ్ళ కమలాకర్, సంగ సంపత్ యాదవ్, మండల సురేందర్ , అప్పని పద్మ, నవాబ్ పా షా, శనిగరపు సదానందం, ధర్నా మోహన్ దాస్ తదిత రులు పాల్గొన్నారు

## 20 ఏళ్ల తర్వాత ఒకేచోట చేరిన పూర్వ విద్యార్థులు



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ప దవ తరగతిలో కలిసి చదువు కున్న విద్యార్థులంతా 20 ఏళ్ల తర్వాత ఒక చోట చేరి సందడి చేశారు.ఆదివారం నిర్మల్ పట్ట ణంలో మంజులాపూర్ లోని సిరి బాంకెట్ హాలులో పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.నిర్మల్‌లోని ఆదర్శనగర్ కి చెందిన శ్రీ సర స్వతీ శిశు మందిర్ పాఠశాలలో 200405 లో పదో తరగతి చదు వుకున్న 30 మందికి పైగా విద్యార్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి హాజర య్యారు.ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు.ఆ రోజుల్లో తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను పిలిచి ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకు న్నారు.ఉదయం పూట అధ్యాపకుల ప్రసంగాలతో భావో ద్వేగంగా సాగిన ఈ కార్యక్రమం సాయంత్రం ఆటపాట లతో పూర్వ విద్యార్థులు సందడి చేశారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన అయ్యప్ప స్వామి రథయాత్ర

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వ ర్యంలో అయ్యప్ప స్వామి రథయాత్ర పురవీధులలో నుండి ఉర్సు నాగమయ్య కుటీరం చిన్న మహంకాళి ఆలయం, లక్ష్మవారివీధి, ఉర్సు బొడ్రాయి, విష్ణేశ్వరకాలనీ, నాగేంద్ర నగర్ మీదుగా శ్రీ నాగేశ్వరస్వామి ఆలయం వరకు కొనసాగింది. అయ్యప్ప స్వామి రథాన్ని లాగేందుకు, స్వాములు, భక్తులు పోటీ పడ్డారు. మహిళలు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. అయ్యప్ప స్వామి భజన, ఆట, పాటలతో శోభయాత్ర సాగింది. దారి పొడు వున స్వామివారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రథం మీద అయ్యప్ప స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరిం చారు. ఈ కార్యక్రమంలో నాగమయ్య కుటీరం, అయ్యప్ప భక్త మండలి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ చిన్నారులకు యువకుల ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/పాపన్నపేట:అనాథలైన చిన్నారులు ను చూసి చల్లించి పోయి వెంటనే ఆర్థిక సహాయం చేసి ఆదర్శంగా అంబేద్కర్ యువ జన సంఘం సభ్యులు నిలిచిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం లో జరిగింది. అంబేద్కర్ ఆదర్శ యువజన సంఘం యువకులు ఆదివారం గ్రామంలోని ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. సంఘం వినోద్‌ప్రభాకర్ దంపతులు ఇటీ వల మృతి చెందగా వారి ఇద్దరు చిన్నారులు దీపిక, అంజలి అనా థలయ్యారు. కాగా వారికి యువజన సంఘం తరపున రూ.4 వేలు అందించారు. అలాగే కుటుంబ పెద్దయిన ఎరుకల ఎల్లయ్య మృతిచెందగా వారి కుటుంబానికి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు వెంకటేశం, ఉపాధ్యక్షుడు కృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రసాద్, బాబు, సభ్యులు మచ్చేందర్, బాగయ్య, దశరథ్, శేఖర్, బన్నీ, భాను, శ్రీశైలం, సురేష్, అనిల్, శ్రీకాంత్, స్వామి, జాను ఉన్నారు.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

ప్రజాపక్షం/హనుమకొండ: హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాలకు ఎన్ని కల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసి నట్లు జిల్లా ఎన్నికల, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో రెండో విడత మండలాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సిబ్బంది ర్యాండమైజే షన్ పూర్తి చేసిన అనంతరం ఎన్నికల నిర్వ హణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వ హించే ఐదు మండలాలైన ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటా యించినట్లు పేర్కొన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు( పీవో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 789, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1154లను ఆయా మండలాలకు కేటాయించినట్లు తెలి పారు. రెండో విడత మండలాలకు 1943మంది పీవో, ఓపివోలను కేటాయిం చ గా, పోలింగ్ సిబ్బందికి భోజన వసతి కల్పించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవా లని అధికారులకు సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొ న్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ప్రజాపక్షం/నేరడిగొండ : నేరడిగొండ మండ లంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుప్తాల గ్రామానికి చెందిన బిజెపి,బి.ఆర్.ఎస్ నాయకులు ఆదివారం ఆదే గజేందర్,ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులమై అభివృద్ధి పట్ల చూపుతున్న చొరవను ప్రతి పేద లకు ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకా లకు ఆకర్షితులమై స్వచ్ఛందంగా ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ కండు వాను కప్పుకోవడం జరిగిందని అన్నారు.వారిని సాధారణంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వడ్డేపల్లి నరేందర్ భీమ్రావు పటేల్ ,బిజెపి మండల దళితమోర్చా నాయకులు లింగంపల్లి సురేష్,గన్నంటి కిష్టయ్య,ఇతర నాయ కులు,గ్రామాల్లోని పటేళ్ల తదితరులు స్వచ్ఛందంగా పాల్గొ న్నారు.

## పశు వైద్య అధికారుల నిర్లక్ష్యం వల్ల పాడి పశువు మృతి

ప్రజాపక్షం/నిజాంపేట:పశు వైద్య అధికారుల నిర్లక్ష్యంతో పాడిప శువు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు జాంపేట కు చెందిన రైతు బస్వా పురం తిరుపతి రెడ్డి యొక్క పాడి పశువు శనివారం మధ్యాహ్నం దూడకు జన్మనిచ్చింది దూడకు జన్మనిచ్చింది. ఈ క్రమంలో పశువు మాయ వేయకపోవడంతో పాడి రైతు పశు వైద్యాధికారు లకు సమాచారం ఇచ్చినప్పటికీ నిర్లక్ష్య ధోరణికి పాల్పడ్డారు. రైతు సమస్యపై అధికారులు స్పందించకపోవడం వల్లనే పాడి పశువు మృతి చెందిందని రైతు బోరున విలపించాడు. ఇకనైనా సంబంధిత అధి కారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకో వాలని రైతులు కోరుచున్నారు.

# బ్రహ్మోత్సవాలు, రుద్రాభిషేకం



ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఆదివారం చంద్రమౌళీ శ్వర ఆలయంలో రుద్రాభి షేకం, య జ్ఞం అనం తరం బలిదానం కార్య క్రమం జరిగింది. భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన సత్రం ఏర్పాటు చేశారు. కార్య క్రమం గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల గ్రామాల భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సోమ వారం పల్లకి సేవ జరగనున్నట్లు పేర్కొన్నారు.